# టెలిగ్రాఫ్ లవ్

## అప్పన రజనీ శకుంతల

తొమ్మిది నెలల ట్రైనింగ్ ముగించుకొని ఆ రోజే డ్యూటీలో జాయిన్ అయింది వసంత. జాయినింగ్ రిపోర్ట్ ఎస్. ఇన్‌చార్జికి అందించింది.

"టి.ఎమ్. దగ్గరకు వెళ్ళమ్మా. ఏ సర్క్యూట్‌లో పనిచెయ్యాలో చెప్తారు" అన్నాడు అతను.

వసంత తడబడే అడుగులతో ఆఫీస్‌లోకి అడుగుపెట్టింది.

"ఏమ్మా! కొత్త టి.ఎల్.వా" ఒకాయన ఆప్యాయంగా పలకరించాడు బిడియంగా నిలబడ్డ వసంతని చూసి.

"అవునండి"

"ట్రైనింగ్ ఎక్కడయిందమ్మా"

"హైద్రాబాద్‌లో సార్"

"మీది ఈ వూరేనా"

"అవునండీ"

"రామ్మా! వర్క్ చూపిస్తాను. మోర్స్ బాగా రిసీవ్ చేసుకోగలవు కదా"

"ఆఁ!"

"టెలిప్రింటర్"

"ఐ నో సార్"

"వెరీగుడ్. ఏ సర్క్యూట్‌లో వర్క్‌వుందో చూస్తానుండు" అతను ఆఫీసంతా ఓసారి కలియ చూశాడు.

మోర్స్‌మీద అందరూ పనిచేస్తున్నారు.

"వి.ఎమ్ ట్రాఫిక్ ఎక్కువగా ఉంది. అక్కడ మెసేజ్‌లు ముందు సెండ్ చెయ్యి" అంటూ విశాఖపట్నం టెలిప్రింటర్ చూపించాడు

టెలిప్రింటర్‌కి ఎదురుగా ఉన్న కుర్చీలో కూర్చొని ట్రాఫిక్ టెలిగ్రామ్ మీద సీరియల్‌గా నంబర్సు వేయసాగింది వసంత.

"చూడమ్మా! కొత్త అని ఏమీ భయపడకు స్లోగా సెండ్‌చేసినా పర్లేదుగానీ మెసేజ్‌లు తప్పులుమాత్రం కొట్టకు. పోతే కొత్తగా వచ్చిన వాళ్ళు సెండ్ చేస్తూంటే కొందరు అవతల వాళ్ళు ఎలప్ చెయ్యేరు తిడుతుంటారు. ఎల్.ఐ.ఎ అని దానికి నువ్వేం బాధపడకు. రెండురోజులు పోతే నీకే అలవాటు అవుతుంది"

"ఎల్.ఐ.ఏ అంటే" సందేహంగా అడిగింది వసంత.

"లీవ్‌ది ఇన్‌స్ట్రుమెంట్ ఎలోన్ అని. అది పెద్ద తిట్టుకింద లెక్క మన టెలిగ్రాఫ్ డిపార్ట్‌మెంటులో. ఎల్. ఐ. ఎ అనిపించుకోకుండా రిటైర్ అయిన వాళ్ళు ఎవరూ ఉండరేమో" నవ్వుతూ అన్నారతను.

వసంత కూడా నవ్వింది ఆయన మాటలకి.

సీరియల్ నంబర్ ప్రకారం టెలిగ్రామ్ కొట్టసాగింది.

స్పీడుగా కొడుతున్న వసంతని చూసి "టైప్ హయ్యరా" అడిగాడతను.

"ఎస్ సర్"

"ఈ టెలిగ్రామ్స్ అన్నీ పంపాక మెసేజ్ లేమన్నా వస్తే 'గమ్'చేసి పాస్‌చెయ్యి" అని చెప్పి" వెళ్ళబోతూంటే.

"డబల్ ఎక్స్" అని అరుచుకుంటూవచ్చాడు మెసెంజర్.

"ముందు అది పంపించమ్మా సీరియల్ నెంబర్ ఇచ్చి" అని చెప్పాడు టి.ఎమ్.

వసంత ఆ మెసేజ్ అందుకుని సెండ్ చెయ్య సాగింది.

"నే వెళ్తానమ్మా! ఏమైనా డౌట్స్ వస్తే నా దగ్గరికి వచ్చి అడుగు"

'అలాగే' అన్నట్టు తలూపింది వసంత.

కాసేపటికి అటునుండి టేప్ రాసాగింది.

అటునుండి వచ్చే ఎల్.ఎన్. సరిగా ఉందో, లేదో చూసి మెసేజ్‌లు సెండ్ చెయ్యసాగింది.

అన్నీ పూర్తయ్యాక ఎల్.ఎన్ స్లిప్‌లో నోట్ చేస్తూంటే టెలిప్రింటర్ బెల్ వినిపించింది.

ఓసారి టేప్‌వైపు చూసి 'యస్' అనికొట్టింది.

"ఎవరు సెండ్ చేస్తున్నారు?" అనివచ్చింది టేప్.

టెలిప్రింటర్‌మీద సంభాషణఅంతా ఇంగ్లీషులో జరగాలి. టెలిప్రింటర్'కీ' బోర్డ్‌కి ఉండే అక్షరాలన్నీ ఆంగ్లంలోనే ఉంటాయి. టైప్‌లో ఎలా ఉంటుందో టెలిప్రింటర్‌లో కూడా అలాగే ఉంటుంది.

వసంత వచ్చిన టేప్‌చూసి "న్యూ టి.ఎల్" అని కొట్టింది.

"వాటీజ్ యువర్‌నేమ్" అని వచ్చింది టేప్.

"ఈజిట్ నెసెసరీ" అని అడిగింది.

"నో నో బట్ ఐ వాంట్ టూ నో యువర్ గుడ్‌నేమ్ ప్లీజ్"

వసంత నవ్వుకొంటూ 'వసంత' అనికొట్టింది.

**నాలుగు రోజుల్లో చెప్పాలంటే టైమ్‌లేదు. ఈలోగా వసంతని కలవాలి. ఎలా? రేపు సింహాద్రికి బయలుదేరితే, కల్సి మాట్లాడుకుని ఇద్దరికీ ఇష్టమైతే తల్లిని ఒప్పించాలి అనుకున్నాడు. వసంతని పిల్చి చెప్పాడు.**

"స్వీట్ నేమ్"

"అమ్మా వసంతా" టి.ఎమ్ పిలుపుకి "ఎస్ సర్" అంటూ లేచి వెళ్ళింది

"చూడమ్మా అక్కడేమైనా గమ్మింగ్ చెయ్యా వలసి ఉంటే చేసేసి మరో సర్క్యూట్‌లో కూర్చో"

"అలాగే సర్. గమ్‌చేసి వస్తాను" అని వచ్చింది.

"ఆర్ యూ దేర్" అని కొట్టి వుంది. బెల్ రింగ్ అవుతూంది.

"ప్లీజ్ డోంట్‌యూజ్ బెల్ అన్‌నెససరీ" అని కొట్టేసి ముందువచ్చిన మెసేజ్‌లు గమ్ చెయ్యసాగింది.

ఫోన్‌లో మనిషి. మనిషి చూసుకోకుండానే ఎలా మాట్లాడుకుంటామో టెలిగ్రామ్స్ పంపే టెలిప్రింటర్ మిషన్ సహాయంతో టెలిగ్రాఫ్ ఆఫీస్‌లో పనిచేసే టెలిగ్రాఫిస్టులు కూడా అలాగే మాట్లాడుకోగలరు. ఒకవూరి వాళ్ళు మరో ఊరి వాళ్ళతో సంభాషణ జరిగేటప్పుడు కేవలం ఆఫీస్ విషయాలేకాక స్వవిషయాలు కూడా మాట్లాడుకుంటూంటారు. గమ్మత్‌గా ఆ సంభాషణ ఒకేసారి ప్రేమలోకి కూడా దిగుతుంది.

వసంతతో అవతల విశాఖపట్నం సి.టి.వో (సెంట్రల్ టెలిగ్రాఫ్ ఆఫీస్)లో ఉన్న ఆ వ్యక్తి మాట్లాడడం మొదలుపెట్టాడు.

పంపే టెలిగ్రామ్స్ ఏమీ లేకపోవడంతో వసంత కూడా సరదాగా అతనితో టెలీప్రింటర్ మీద మాట్లాడసాగింది.

"నా పేరు చెప్పనా?" అవతల వ్యక్తి అడిగాడు.

"చెప్పండి" అని కొట్టింది.

"సుధాకర్"

"ఐ సీ"

"రేపు మీ డ్యూటీ ఏమిటి?"

"ఈ వీక్ అంతా సెవన్ టు ఫిఫ్టీన్ అవర్స్" అని రిప్లయి ఇచ్చింది.

"టి.ఎమ్. కాలింగ్ మి. షల్ ఐ గో"

"వైనాట్"




వసంత కూడా వర్క్ ఏమీ లేకపోవడంతో మరో సర్క్యూట్‌వైపు నడిచింది.

వసంత క్రమంగా ఉద్యోగానికి అలవాటు పడసాగింది. ఆఫీస్‌కి వెళ్ళిన దగ్గరనుండి ఒక్క నిమిషం కూడా ఖాళీ ఉండటంలేదు. బుక్ అయిన టెలిగ్రామ్స్, టెలిప్రింటర్ మీద ఆ వూళ్ళకి పంపడం, వివిధ వూళ్ళనుండి వచ్చిన టెలిగ్రామ్స్ రిసీవ్ చేసుకోవడం—ఇదీ పని. వసంతకి ఆశ్చర్యంగా ఉండేది, ప్రతిక్షణం ఇన్ని టెలిగ్రామ్స్ ఎలా వస్తాయో అని.

పెద్దపెద్ద సిటీల్లో సెంట్రల్ టెలిగ్రాఫ్ ఆఫీస్‌లు అసలు క్లోజ్ చెయ్యరు. ఇరవైనాలుగు గంటలూ పనిచేస్తూనే ఉంటుంది. వ్యాపారానికి సంబంధించినవి, వెదర్ కండిషన్స్ తెలిపేవి, గ్రీటింగ్ టెలిగ్రామ్స్ ఇలా రకరకాల టెలిగ్రామ్స్ కట్టలు కట్టలు ఉంటూనే వుంటాయి. గంటకి ముప్ఫయ్ టెలిగ్రామ్స్ చొప్పున అవుట్‌టర్న్ చూపించాలి. పెరమనెంట్ టి.ఎల్స్ రోజు ఎనిమిది గంటలకి 220 టెలిగ్రామ్స్ చొప్పున అవుట్‌టర్న్ చూపించాలి. ఈ స్లిప్‌మీద టి.ఎమ్.చేత సైన్ చేయించి బాక్స్‌లో వేసి మరీ వెళ్ళాలి.

వసంతకి అవుట్‌టర్న్ ఎంతో ఈజీగా వస్తోంది. కాస్త స్పీడుగానూ, క్రమపద్ధతిలో వర్క్ చేస్తే అంత కష్టతరమైనదేమీ కాదు.

అదనంగా పంపిన మెసేజ్‌లకి. అందుకున్న మెసేజ్‌లకీ ఇన్సెంటివ్ అని నిర్ణీతమైన రేటు పే చేస్తుంది గవర్నమెంట్.

ఇంచుమించు ప్రతిరోజూ విశాఖపట్నం టి.పి. మీద కూర్చొని సుధాకర్‌తో మాట్లాడుతోంది. ఏ రోజయినా వీలుకాక మాట్లాడకపోతే అదోలా ఉంటోంది. ఇంటికి వెళ్ళినా అదే ధ్యాస. అతను కొట్టిన టేప్ భద్రంగా దాచుకొని ఇంటికి తెచ్చుకుంటోంది. అదంతా ఓ రీల్‌లా చుట్టి తన బేగ్‌లో పెట్టుకుంది.

ఆ రోజు అన్నం తింటోంటే వసంత తల్లి పెళ్ళిమాట ఎత్తింది.

"అమ్మా వసూ! ఉద్యోగం కూడా వచ్చింది. ఇక పెళ్ళిచేస్తే నా బాధ్యత తీరుతుందే!"

"అప్పుడే ఏం తొందరమ్మా!"

"అత్తయ్య వ్రాసిందమ్మా! బావకి టెంపరరీగా విశాఖపట్నం టెలిగ్రాఫ్ ఆఫీస్‌లోనే జాబ్ వచ్చిందట! ముహూర్తాలు పెట్టుకుందాం అని రాసింది. నువ్వు ఊఁ అంటే..."

ఆవిడమాట పూర్తి కాకుండానే కస్సుమన్నట్లు చూస్తూ "ఏవిటీ, బావకికూడా మా డిపార్ట్‌మెంటులోనే వచ్చిందా? అయితే చస్తే చేసుకోను. అమ్మా! బావ నిరుద్యోగిగా వున్నా నాకు ఇష్టమే గానీ టెలిగ్రాఫిస్ట్‌గా చేస్తుండగా మాత్రం నేను చేసుకోను. ఆఁ!" ఖచ్చితంగా అంటున్న కూతుర్ని చూసి—

"అదేవిటే! ఇద్దరూ పెళ్ళి చేసుకుని ఒకే ఆఫీస్‌లో ఉద్యోగం చేసుకుంటూంటే సుఖం కాదూ!"

"నా ముఖం. మగవాళ్ళకి నైట్ డ్యూటీలు వేసి చంపుతారు. బావ రాత్రులు వెళ్ళి ఆఫీస్‌లో కూర్చుంటే ఒంటరిగా యింట్లో ఉండటం నావల్ల కాదు బాబూ!"

"పోనీ, ఇంకో ఉద్యోగం ఏమైనా చూసుకోమని రాస్తాలే..."

"ఆఁ! వస్తుంది. బియ్యే మూడోసారి పాసైన బావకి ఇది తప్ప మరోటి వస్తుందా అని అసలు?"

"నీతో వాదించలేనే తల్లీ, ప్రతిదానికీ ఏదో ఒకటి చెబుతున్నావు. ఈ శ్రావణ మాసంలో మాత్రం పెళ్ళి జరగాలి..."

తల్లి అంటూంటే వసంతకి హఠాత్తుగా టెలిప్రింటర్ సుధాకర్ గుర్తొచ్చాడు. టెలిప్రింటర్ మీద అతని మాటలు గుర్తొచ్చాయి. ఆ రోజు తిన్న వంట దగ్గరనుండి రాజకీయాల వరకూ చర్చిస్తాడు. సరదాగా మాట్లాడతాడు. మనిషిని చూడకపోయినా మాటలద్వారా అతనంటే ఓ మంచి అభిప్రాయం ఏర్పడిపోయింది వసంతకి. అసలు నిజానికి అతనితో మాట్లాడకుండా ఉండలేకపోతోంది. ఆఫీస్‌లో వున్న టైమ్‌లోనే పావుగంట అయినా వీలు చేసుకుని మాట్లాడుతోంది. ఎక్కడ రాజమండ్రి, ఎక్కడ విశాఖపట్నం. తను జన్మలో చూడగలదా అతన్ని? ఏమో! అతనెప్పుడయినా రాజమండ్రి వస్తే కలవమనాలి. తను విశాఖపట్నం వెళ్ళినా అతన్ని కలవగలదా? బావ! బావ గుర్తొస్తే పెళ్ళి గుర్తొచ్చింది.

సుధాకర్‌ని చేసుకుంటే...!

వెంటనే మనసు హెచ్చరించింది.

'బావ టెలిగ్రాఫ్ ఆఫీస్‌లో పని చేస్తున్నాడని పెళ్ళి చేసుకోనన్న నువ్వు సుధాకర్‌ని మాత్రం ఎలా చేసుకోగలవు?'

వసంత ఉలిక్కిపడింది.

"అవును. సుధాకర్‌ని చేసుకోడానికి లేని అభ్యంతరం బావని చేసుకోడానికేం? కానీ...కానీ ప్రేమంటే ఇదేనేమో?"

అయినా మనిషిని చూడకుండా అతని మీద ప్రేమని పెంచుకోవడం తప్పేమో! అతని మనసు తెలుసుగానీ మనిషి తెలియదుగా. ఏదిఏమయినా తను మాత్రం బయటపడకూడదు ఈ విషయంలో. తనలో తను ఇలా ఆలోచించుకుంటూ కూర్చుండిపోయింది వసంత.

* * *

దీపావళి ఆ రోజు. ఒ.టి. చేస్తానని వెళ్ళింది వసంత.

కాకినాడ సర్క్యూట్‌లో కూర్చొని పని చేస్తూంటే టెలిగ్రాఫిస్ట్ రామంవచ్చి "వసంత గారూ! మిమ్మల్ని విశాఖపట్నం టి. పి. మీద నుండి ఎవరో పిలుస్తున్నారు" అన్నాడు.



## సూర్యుడికారు


కారును తోసుకుంటూ వెడుతున్నారు... రేవంత్, అతని భార్య వేగు! రేవంత్ స్నేహితుడు స్టీరింగ్ ముందు కూర్చుని ఉన్నాడు.

కారు ఓ పెట్రోల్ బంక్‌ని సమీపించగానే, ఒక కుర్రాడు పరుగునవచ్చి... "మా బంక్‌లో పెట్రోల్ ఉందండీ! కారులో పోయించుకోండి!" అన్నాడు.

"థాంక్స్ బాబూ! మా కారు సూర్యరశ్మితో నడుస్తుంది. పొద్దుటినుండి ఎండ లేదుగ! మేం నిల్వచేసిన సౌరశక్తికూడా అయిపోయింది!" అంటూ కారును ఇంకా స్థిరంగా ముందుకు నెట్టసాగాడు రేవంత్.

—జూపిటర్

నెమ్మది —రామకృష్ణ





## ఫర్వాలేదు !

"మాఅమ్మాయి వాగుడుకాయ! ఒకటికి పది మాటలు మాట్లాడటం బాగా అలవాటు! మరీ మీ అబ్బాయికి నచ్చుతుందో... లేదో...!"

"ఏంఫర్వాలేదు బావగారూ! మాఅబ్బాయికి బాగా చెవుడు! మరి త్వరగా ముహూర్తం పెట్టించేద్దామా?"

—జూపిటర్

"వస్తున్నా" వసంత హుషారుగా లేచింది.

అక్కడ సుశీల కూర్చొని టెలిగ్రామ్స్ 'గమ్' చేస్తోంది.

"హలో వసంతగారూ? గుడ్‌మార్నింగ్. నేను సుధాకర్‌ని మాట్లాడుతున్నాను. విష్ యూ హేపీ దీవాలీ..."

"సేమ్ టు యూ" వసంత కొట్టసాగింది.

"దీపావళి రోజు కూడా ఎందుకొచ్చారు డ్యూటీకి"

"మీరెందుకొచ్చారు" తిరిగి అడిగింది.

"మీతో మాట్లాడకుండా ఉండలేను గనుక"

ఎదురుగా మనిషి లేకపోయినా వసంత గుండె ఝల్లుమంది ఆ వాక్యం చదవగానే.

"ఏమిటి మీ ఇంట్లో స్పెషల్స్" అడిగాడు.

"తీపిబూందీ, ఆవడ..."

"ABBA" తెలుగులో కొట్టాడు ఇంగ్లీషు స్పెల్లింగ్ ఇచ్చి.

"ఏం?" తెలుగు స్పెల్లింగ్ కొట్టినందుకు నవ్వుకుంటూ అడిగింది.

"ఆవడ అంటే చాలా ఇష్టం పంపకూడదూ"

"పంపిస్తున్నా అందుకోండి"

"ఎలా పంపిస్తున్నారు?"

"టిఫిన్ బాక్స్‌లో నుండి తీసి టెలిప్రింటర్‌లో వేస్తున్నా. టేప్‌తోపాటు అదీ వస్తుంది" వసంత నవ్వు ఆపుకుంటూ అంది.

"అబ్బ! ఎంత బావుంది"

"ఏవిటి"

"మీ నవ్వులాంటి ఆవడ"

'నేను నవ్వుతున్నానని ఇతనికెలా తెలిసిందీ' మనసులో అనుకుంది.

"రాత్రికి టపాకాయలు కాలుస్తారా?" అడిగాడు సుధాకర్.

"ఊహుఁ! టపాకాయలు కాల్చను!"

"మరి"

"మీకు సెండ్‌చేస్తున్న టేప్ అంతటినీ భద్రంగా దాచి ఉంచాను. దాన్ని కాలుస్తాను."

"అయితే టేప్‌జాగ్రత్త చేస్తున్నారన్నమాట"

వసంత నాలుక కరచుకుంది పొరపాటుగా చెప్పేసినందుకు.

"బై దిబై. ఇంకేమిటి విశేషాలు"

"మీరే చెప్పండి సుధాకర్"

"మిమ్మల్ని చూడాలని వుంది. ఫొటో పంపకూడదూ పోస్టులో"

"ఊహుఁ!"

"ఏం"

"ఇష్టంలేదు"

"ఎందుకని"

"అసలెందుకు పంపాలి"

"మిమ్మల్ని చూడాలని వుంది కాబట్టి"

"అయితే రాజమండ్రి రండి ఓసారి"

"మీరు విశాఖపట్నం రాకూడదూ! బీచ్ ఉంది కూడా"

"రాజమండ్రిలో గోదావరి ఒడ్డు ఉంది. తెల్సా?"

"వసు! ఒకర్ని ఒకరు చూసుకోకుండా ఇలా మాట్లాడుకోవడం గమ్మత్తుగా లేదూ!"

"అవును"

"మీకు... మీకు... అభ్యంతరం లేకపోతే ఓ విషయం అడగనా?"

వసంత గుండె క్షణంసేపు ఆగినట్లనిపించింది.

"అడగండి" అంది కొట్టుకునే గుండెతో.

"మిమ్మల్ని పెళ్ళిచేసుకుంటాను"

వసంతకి క్షణంసేపటిదాకా ఏం కొట్టాలో తెలియలేదు. మౌనంగా ఉండిపోయింది.

బెల్ కొట్టాడు సుధాకర్.

ఉలిక్కిపడి తేరుకుంది.

"నన్నెప్పుడూ చూడలేదు. నేను నచ్చకపోతే..." అని రిప్లయి ఇచ్చింది.

మనం టి.పి. (టెలిప్రింటర్) మీద ఎన్నో విషయాలు చర్చించుకున్నాం. రోజూ మాట్లాడుకోకుండా ఉండలేకపోతున్నాం. ఒకరి అభిప్రాయాలు ఒకరికి పూర్తిగా నచ్చాయి. మనసులు కలిసాయి. మనుషులకంటే మనసులకే ప్రాధాన్యం ఇస్తాను నేను. మీకు ఏమైనా అభ్యంతరమా. నన్ను చూడాలనుకుంటున్నారా?.."


"ఊహుఁ! మీరంటే నాకూ ఇష్టమే..." ధైర్యంగా కొట్టేసింది వసంత.

"థాంక్యూ! హౌలక్కీ అయామ్..." టేప్ గబగబా రాసాగింది. ఐ లవ్ యూ ఐ లవ్ యూ ఐ లవ్ యూ.

వసంత మురిపెంగా ఆటేప్ వైపు చూడసాగింది.

మెసేజ్‌లు గమ్ చేస్తున్న సుశీల టేప్ యధాలాపంగా చూసింది. అంతా చదివి.

మాచింగ్ —ఎమ్. ఐ. కిషన్



"ఏయ్ ప్రేమలో పడ్డావా!" అని పొడిచింది చేత్తో.

"అ...బ్బే...అ...బ్బే...బ్బే..."

"అబద్ధం చెప్తావేం. టేప్ చదివాన్లే".

ఇక మాట్లాడలేక పోయింది వసంత.

"ఆల్ ది బెస్ట్ డియర్. నీ టెలిప్రింటర్ లవ్ సక్సెస్ కావాలనికోరుకుంటున్నాను. ఒకరినొకరు చూసుకోకుండా టెలిప్రింటర్ సహాయంతో ప్రేమలో పడింది నువ్వే మొదలనుకొంటా. బై ది బై నేనింకో సర్క్యూట్ మీద వర్క్ చేస్తాను. నువ్వింక ఈ వి.ఎమ్. (విశాఖపట్నానికి కోడ్) సర్క్యూట్ వదలవనుకుంటా..." నవ్వుతూ అనేసి వెళ్ళిపోయింది.

వసంతకి మనసంతా హాయిగా తేలిపోతున్నట్లుగా ఉంది. టి పి.వైపు ఆప్యాయంగా చూసింది.

* * *

ఆరోజు వసంత ఆఫీస్‌కి వచ్చేసరికి అంతా గొడవ గొడవగా ఉంది. అందరూ పకపకా నవ్వుకుంటున్నారు.

"వసంత! ఇది చదివావా! మన టెలిగ్రాఫ్ డిపార్ట్‌మెంట్ వాళ్ళు ఎంతబాగా వర్క్ చేస్తున్నారో చూశావా?" పేపర్ చూపిస్తూ అంది.

"ఏమయింది?"

"ఓ భార్యాభర్త విడిపోయి వేరేవేరే ఊళ్ళల్లో ఉన్నారట. విడిపోయిన రెండు సంవత్సరాలకి ఆవిడకి బుద్ధొచ్చి అర్జంటుగా భర్తకి టెలిగ్రామ్ ఇచ్చిందట. "కమ్ సూన్" అని. మనవాళ్ళు ఆ మేటర్‌కాస్తా "సన్ బర్న్"గా మార్చారట. అదిచూసి భర్త చిందులు తొక్కుతూ భార్య దగ్గరకి పరిగెత్తాడట. ఆవిడ ఆశ్చర్యపోయిందట ఇదేమిటని అసలు విషయం తెల్సుకోవడానికి టెలిగ్రాఫ్ ఆఫీస్‌కెళ్తే మనవాళ్ళ పొరపాటు తెల్సిందట..." ఇద్దరూ నవ్వసాగారు.

టి.ఎల్ విశ్వం వచ్చాడు "ఏమిటి" అంటూ.

సుశీల మళ్ళీ చెప్పి నవ్వింది.

"ఇంతకంటే దారుణమైనవి కూడా వెళ్తుంటాయి మన టెలిగ్రాఫ్ డిపార్ట్‌మెంట్ వాళ్ళ పుణ్యమా అని"

'నిజమా' అన్నట్లు చూసింది వసంత.

"అవును వసంతగారూ! రామా డిడ్ నాట్ కమ్" అని టెలిగ్రామ్ బుక్‌చేస్తే అది మనవాళ్ళు ట్రాన్స్‌మిట్ చేసేప్పుడు "రామా డైడ్ నాట్ కమ్"గా చేశారట. చూడండి ఎంతఘోరమో అందుకే మన డిపార్ట్‌మెంట్‌ని చులకనగా చూస్తారందరూ".

అటుగా సీనియర్ సూపర్నెంట్ రావడంతో ఎవరి సర్క్యూట్‌లో వాళ్ళు కూర్చున్నారు.

* * *

వసంతతో మాట్లాడిన టేప్ అంతా సుధాకర్ ఓ స్టీలుగ్లాసుకి చుట్టి ఉంచాడు.

"బాబూ! సుధాకర్! అత్తయ్య ఉత్తరం రాసింది. లక్ష్మికి పెళ్ళి చెయ్యాలని అనుకుంటోందట"

"ఓ...తే చేసుకోమను. మనకి చెప్పడం దేనికి" శ్రద్ధగా టేప్ చుడుతూ అన్నాడు.

"నీ మొహంలా ఉంది. మనకి కాకపోతే ఎవరికి రాస్తుంది. ముహూర్తం ఎప్పుడు పెట్టమంటావో చెప్పు. ఉత్తరం రాస్తాను".

"అమ్మా! లక్ష్మిని చేసుకోవడం వాకిష్టంలేదు ఉద్యోగం చేస్తుంది కదాని పొగరు తనకి".

"నోరు ముయ్యరా. ఇన్నాళ్ళు నీకు ఉద్యోగం లేదు గనుక అలా ఏడిపించింది. కానీ నువ్వంటే ఎంతో ఇష్టంరా లక్ష్మికి"

"ఇప్పుడయినా టెంపరరీ ఉద్యోగమే కదమ్మా ఇది" అసలు విషయం చెప్పడానికి భయంగా ఉంది సుధాకర్‌కి, వసంతతో టెలిప్రింటర్ మీద పరిచయం, ప్రేమ అన్నీ చెప్పాలని ఉంది తల్లికి. ఎలా చెపుదామా అని ఆలోచిస్తుంటే పక్కింటావిడ తల్లిని పిలవడంతో ఆవిడలేచి వెళ్ళబోతూ......

"ఆలోచించుకొని నాలుగురోజుల్లో చెప్పరా! నువ్వు కాదనకుండా ఉంటే అందరినీ సంతోష పెట్టినవాడివి అవుతావు" అనేసి వెళ్ళిపోయిందావిడ.

నాలుగురోజుల్లో చెప్పాలంటే టైమ్‌లేదు. ఈలోగా వసంతని కలవాలి. ఎలా? రేపు సింహాద్రికి బయలుదేరితే, కల్సి మాట్లాడుకుని ఇద్దరికీ ఇష్టమైతే తల్లిని ఒప్పించాలి అనుకున్నాడు.

టెలిప్రింటర్ మీద వసంతని పిల్చి చెప్పాడు. రేపు సింహాద్రికి రాజమండ్రి వస్తున్నట్లుగా.

"ఎందుకు" కొట్టుకునే గుండెల్తో అడిగింది వసంత.

"మీరూ, నేను కల్సి పెళ్ళివిషయం మాట్లాడుకుందాం."

"ఇంత తొందరలోనా?"

"అవును. చాలా అర్జంటు. నాకో మరదలు ఉందిలెండి 'లక్ష్మి' అని మా ఊళ్ళోనే. ఒక దేవంటింగ్ మ్యారేజ్ చేసుకోమని."




## బ్రతుకుతారు

"నా జబ్బు ఖచ్చితంగా తగ్గదని మీరెలా చెప్పగల్గుతున్నారు డాక్టర్?" అమాయకంగా అన్నాడు రోగి.

"మీకు వచ్చిన జబ్బులో ప్రత్యేకతఉంది ఈ జబ్బు వచ్చినవారిలో పదిమందిలో తొమ్మిదిమంది ఖచ్చితంగా చనిపోతారు. ఇప్పటికి మా దగ్గర వరసగా తొమ్మిదిమంది చనిపోవడంతో ... మీరు ధోకాలేకుండా బ్రతికి బయటపడ్తారని నా నమ్మకం!" అన్నాడు డాక్టర్.

—జూపిటర్

నిచ్చెన —మాధవ్





## విద్యను

"విద్యను అర్థించేవాడిని విద్యార్థి అంటారు ఇప్పుడు చెప్పు; నువ్వు విద్యార్థివా?" అడిగారు మాష్టారు రవిని.

"కాదు" అన్నాడు రవి.

"అదేమిటి?" ఆశ్చర్యంగా అడిగారు మాష్టారు.

"నేను స్కూలుకొస్తున్నాను గానీ, విద్యను ఇంకా ఏమీ అడగలేదుగా..." అన్నాడు రవి.

—ఇ డి దేవప్రసాద్ (ధర్మవరం)

(పోటీలో సాధారణ ప్రచురణకు స్వీకరించిన జోకు)

"చేసుకోండి"

"మీరు కాదంటె తప్పదనుకోండి లక్ష్మిని చేసుకోవడం"

"మనం ఒకరి కొకరు తెలియదుకదా, గుర్తుపట్టడం ఎలా?"

వసంత కుతూహలంగా అడిగింది.

"ఆఫీసుకి రానా మూడుగంటలకి."

"ఉహుం! మన మొదటి కలయిక ఆఫీసులో కావడం నా కిష్టంలేదు..."

"మరి"

"సాయంత్రం ఐదుగంటలకి గోదావరి గట్టుకి రండి..."

"సరే..."

"ఎలా గుర్తుపడతారు నన్ను"

"గ్రీన్ చీర ఉందా మీకు"

"ఎందుకు"

"గ్రీన్ శారీ కట్టుకుని రండి అలాగే నన్ను చూసి గ్రీన్ సిగ్నల్ ఇవ్వాలి కూడా ఓ కే"

"ఓ కే" వసంత ఒప్పుకుంది.

"మీకు గుర్తుగా నేను మీరు కొట్టిన టేప్ తెస్తాం" సుధాకర్ చెప్పాడు

"సరే"

"గుడ్‌బై విష్‌మీ ఆల్ ది బెస్ట్"

వసంత నవ్వుకుంటూ లేచింది విశాఖపట్నం టెలిప్రింటర్ దగ్గరనుండి

* * *

"హలో ఏమిటి బావా! ఇలా ఊడిపడ్డావు" హఠాత్తుగా వచ్చిన భాస్కర్‌ని చూసి అడిగింది లక్ష్మి.

"చిన్న పనుండి వచ్చానులే"

"అవునూ! మా డిపార్ట్‌మెంట్‌లోనే టెంపరరీగా చేస్తున్నావటగా సి.టి.ఓ.లోనా డి.టి.వో. లోనా?"

"సి.టి.ఓ. లోనే."

"అరె నాకు సి.టి.వో. అని తెలీదు లేకపోతే టి పి మీద మాట్లాడేదాన్ని."

"పోనీలే."

"ఇదిగో బావా. నువ్వు మా డిపార్ట్‌మెంట్ లోనే ఉంటే పెళ్ళి చేసుకోను నిన్ను. ఆ!"

"బావుంది. నీ కోసం ఉన్న ఆ ఉద్యోగం కూడా వదులుకోమంటావా?"

"నీ ఇష్టం మరి" ఖచ్చితంగా అంది లక్ష్మి.

"చేసుకోకపోతే మానేయ్. నీ కోసం మాత్రం ఆ ఉద్యోగం మానను నేను. నువ్వు కాకపోతే మరో సుబ్బలక్ష్మి, జయలక్ష్మి...ఆ!"

"ఏదో లక్ష్మి దొరుకుతుందే కానీ, ఈ వసంతలక్ష్మి దొరకదు నీకు."

"నష్టంలేదు" కోపంగా అనేసి బయటని వెళ్ళిపోయాడు.

* * *

గోదావరి ఒడ్డున ఇసుకలో గీతలు గీస్తూ కూర్చుంది వసంత. చల్లగా ఉంది వాతావరణం వసంత మనసంతా ఆత్రంగా ఉంది.

ఇంతవరకూ తను ఇష్టపడుతున్న వ్యక్తిని ఆ క్షణంలో చూడబోతున్నందుకు భరించలేని టెన్షనిగా ఉంది.

ఒకవేళ సుధాకర్‌కి తను నచ్చకపోతే...

తనకి సుధాకర్ నచ్చకపోతే...

కానీ. చూద్దాం.

అంతగా కాకపోతే బావ ఎలాగూ ఉన్నాడుగా!

* * *

ఇసుకలో కూర్చున్న గ్రీన్ చీర అమ్మాయిని చూసి అడుగులు గబగబా వెయ్యసాగాడు సుధాకర్.

జేబులో టేప్‌ని ఓసారి తడుముకున్నాడు.

అటు తిరిగి కూర్చుంది వసంత. ఇటు తిరిగి కూర్చుంటే ఎంత బావుణ్ణు.

ఒకవేళ తను వసంతకి నచ్చకపోతే...

తనకి వసంత నచ్చకపోతే...

పోతే...పోతే...లక్ష్మి ఉందిగా.

గ్రీన్ చీర అమ్మాయికి, సుధాకర్‌కి 'దూరం' తగ్గుతోంది. సుధాకర్ గుండెవేగంమ్మాత్రం పెరుగుతోంది.

"వసంతా!" చిన్నగా పిల్చాడు.

మరుక్షణంలో ఇటు తిరిగింది వసంత.

క్షణంలో ఒకర్నొకరు చూసుకున్నారు. ఇద్దరూ మరుక్షణంలో కెవ్వున కేక పెట్టారు.

"బా...బా...బావా!"

"ల...ల...లక్ష్మి"

"ను...వ్వు...ఇ...లా...వచ్చావేంటి...."


"వ...సం...త...కో....సం...నువ్వు..."

"సుధాకర్ కోసం"

"మైగాడ్!" ఇసుకలో కూలబడ్డాడు భాస్కర సుధాకర్.

"నువ్వని అనుకోలేదు బావా" అంది వసంత లక్ష్మి చిరుచెమటల్ని తుడుచుకుంటూ.

జబ్బు —మల్లిక్



"రెండేసి పేర్లు కలిపిపెట్టి మన పెద్దవాళ్ళు కలే దెబ్బతీశారు మనమీద."

"అవును" వసంత లక్ష్మి ఒప్పుతున్నట్లుఅంది.

"మా డిపార్ట్‌మెంట్‌లో పనిచేస్తున్నావని అమ్మ చెప్పిందికానీ, నువ్వే ఆ సుధాకర్ వని తెలీదు. అసలు నీ పేరు భాస్కర్ అనే అలవాటు కదా !"

"అవును లక్ష్మి. నేనూ అలాగే పొరపాటు పడ్డాను. లక్ష్మి అనే అలవాటుకదా ! అయినా ఇది చెప్పు. ఈ డిపార్ట్‌మెంట్‌లో ఉంటే నన్ను చేసుకోనన్నదానివి సుధాకర్‌ని ఎలా చేసుకుందా మనుకున్నావు నువ్వు..." కోపంగా అడిగాడు.

"నువ్వు మాత్రం. నన్ను చేసుకోనని ఉదయమేగా చెప్పావు. లక్ష్మిగా ఇష్టంలేదుగానీ వసంతగా ఇష్టమే అన్నమాట..."

భాస్కర సుధాకర్ కోపం దిగింది కాస్త వసంతలక్ష్మి మాటలకి.

"సరే. ఇద్దరం ఓ రాజీకి వద్దాం. సరేనా." అడిగాడు సుధాకర్.

"ఏవిటి ?"

"మనం వసంత, సుధాకర్‌గా మేరేజ్ చేసుకుందాం."

"మరెప్పుడూ లక్ష్మి సంగతి తలవకూడదు."

"సరే. నువ్వు కూడా భాస్కర్‌మాట ఎత్త కూడదు."

"ఓ.కే."

"చూశావా ? వసూ ! నువ్వు మాట్లాడినటేప్ అంతా ఎంత జాగ్రతగా దాచుకున్నానో" పంట్లాంలోనుండి టేప్ తీసి చూపించాడు.

"బాగా దాచుకున్నావే బావా ?"

"అదిగో. బావ అని పిలవకు నన్ను. సుధాకర్ అని...అను."

"అరె, మర్చిపోయాను. ఇకనుండి అలాగే అంటాన్లే."

"వసూ ! ఇంతకీ మనది లవ్ మేరేజా ? కాదా ?" వసంత ఒడిలో తల పెట్టుకుని పడుకుంటూ అడిగాడు.

"ఎందుకుకాదు. ఒట్టి లవ్ మేరేజే కాదు. మోడ్రన్ లవ్ మేరేజ్, టెలిగ్రాఫ్ లవ్ మేరేజ్ అందరూ ఒకర్నొకరు చూసుకుని ప్రేమించుకుంటే, మనం ఒకరి నొకరు చూసుకోకుండా, టెలిప్రింటర్ సహాయంతో ప్రేమలోపడ్డాం. పెళ్ళి చేసుకోబోతున్నాం. కనుక మనది టెలిగ్రాఫ్ లవ్ తెలిసిందా, అబ్బాయిగారూ !" అతని క్రాఫ్ సవరిస్తూ అంది వసంత. ❋



**నాన్న**

"గోపీ ! పెద్దయ్యాక నువ్వు ఏమవుతావు ?" అడిగారు మాష్టారు.

"నాన్న నవుతా..." అన్నాడు గోపీ.

-కృష్ణజ (ఖమ్మం)

పోటీలో సాధారణ ప్రచురణకు స్వీకరించిన జోకు





సమయమే సౌభాగ్యం. మీ సొమ్ము అతి త్వరగా పెరగడానికి కెసియుబి వారు ఎన్నెన్నో నకాల పథకాలను ఏర్పరచారు.

ఇప్పుడు కెసియుబి మీ డిపాజిటుల మీద 11% వడ్డీ నిస్తున్నారు.

మీకు అవసరమైనప్పుడు నకాలంలో సహకరించే మా ఆదర్శకరమైన ఆదా పథకాలను పరిశీలించండి.

కెసియుబి వారి సహాయంతో మీ ఆదాలను ప్రణాళికాబద్ధం చేసుకోడానికి ఇదే సమయం.

దికుంభకోణం సిటీ యూనియన్‌బ్యాంక్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్: కుంభకోణమ్-612001

సంరక్షణకు అభివృద్ధికి

APRC Tel

బ్రాంచి : 5-9-30/6-15, మెయిన్ రోడ్, బషీర్‌బాగ్, హైదరాబాదు-500029